ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.08.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశవ్యాప్తంగా తొలి దశ జనాభా లెక్కల సేకరణ ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబరు 30 వరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో చేపట్టనున్నట్లు కేంద్ర హోంశాఖ తెలిపింది.
2. తమిళనాడులో పీఎంకె, ఎన్డీఏ కలసి పని చేయనున్నాయి.
3. ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రంలో రష్యా జెండాతో ఉన్న వెనెజువెలా చమురు నౌకను అమెరికా సీజ్ చేయడంపై రష్యా తీవ్రంగా స్పందించింది.
4. గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి సైనిక చర్య చేపట్టే అవకాశన్ని లేకపోలేదన్న అమెరికాతో చర్చలకు డెన్మార్క్, గ్రీన్‌లాండ్ సిద్ధమయ్యాయి.

------------------------------

**CENSUS 2027**

దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ-2027లో భాగంగా తొలి దశలో ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబరు 30 వరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో గృహాలు, నిర్మాణాల జాబితాల తయారీ, వాటి నమోదు ప్రక్రియను చేపడతారని కేంద్ర హోంశాఖ తెలిపింది. తొలుత 30 రోజుల పాటు అన్ని గృహాలు, నిర్మాణాల జాబితాను తయారు చేస్తారు. అనంతరం ప్రతి ఇంటికీ వెళ్లి ఏ తరహా నిర్మాణం, వంట గది, స్నానాల గది తదితర సదుపాయాల వివరాలను నమోదు చేస్తారు. ఈ దఫా కొత్తగా స్వీయ గణన నమోదు అవకాశాన్ని కూడా కల్పిస్తున్నట్లు కేంద్ర

ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 1న తొలి దశ ప్రారంభానికి 15 రోజులు ముందుగా దీనిని చేపడతారు. ఇందుకోసం ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ఈ దఫా జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో, ఫోన్ యాప్‌ల ద్వారా జరగనుంది.

30 లక్షల మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు తదితరులు ఈ విధుల్లో పాల్గొంటారు. గత నెల 12న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో జనాభా లెక్కల సేకరణకు 11 లక్షల 718. 24 కోట్ల రూపాయల కేటాయింపునకు ఆమోదం తెలిపారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ గతేడాది ఎప్రిల్ 30న జరిగిన సమావేశంలో జనాభా లెక్కల సేకరణలో కులం వివరాలు కూడా సేకరించాలని నిర్ణయించారు.

**NSD**

----------------------------

**TN-NDA-PMK ALLIANCE**

తమిళనాడులో పీఎంకే, ఎన్డీఏతో చేతులు కలిపింది. చెన్నైలో జరిగిన మీడియా సమావేశంలో ఏఐఏడీఎంకే ప్రదాన కార్యదర్శి పళనిస్వామి, పీఎంకే అధ్యక్షుడు అన్బుమని రాందాస్ ఈ విషయం వెల్లడించారు. బీజేపీతో ఇప్పటికే తమకు పొత్తు ఉందని రాబోయే రోజుల్లో మరిన్ని పార్టీలు ఎన్డీఏలో కలుస్తాయని పళనిస్వామి చెప్పారు. మరోవైపు అధికార డీఎంకే పై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, పీఎంకే అధ్యక్షుడు రాందాస్ తెలిపారు.

**BYTE - RAMADOSS**

**NSD**

----------------------------

**SOMNATH SWABHIMAN PARV**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే ఆదివారం గుజరాత్‌లో 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్'లో పాల్గొంటారు. ఈరోజు నుండి, ఈ నెల 11వ తేదీ వరకు సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ నిర్వహిస్తారు. ఏడాది పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

1951లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేతుల మీదుగా పునరుద్ధరించిన ఆలయ ప్రారంభోత్సవ 75వ వార్షికోత్సవంలో భాగంగా ఈ వేడుకలు జరుగుతున్నాయి.

**NSD**

---------------------------

**REV. GADKARI - BITUMEN**

రోడ్డు నిర్మాణంలో బయో-బిటుమెన్ మిశ్రమాన్ని వాణిజ్యపరంగా ఉత్పత్తి చేసిన మొట్టమొదటి దేశంగా భారత్ ప్రపంచ పటంలో నిలిచిందని రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ముడి చమురు ద్వారా ఉత్పత్తి అయ్యే హైడ్రోకార్బన్‌ల నల్ల జిగట మిశ్రమం ఈ బిటుమెన్. ఇది రోడ్డు నిర్మాణంలో కీలకమైన బైండర్‌గా పనిచేస్తుంది. న్యూఢిల్లీలో జరిగిన CSIR టెక్నాలజీ బదిలీ వేడుకలో ప్రసంగిస్తూ మంత్రి... పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించడంలో ఇది సహాయపడుతుందని అన్నారు. వికసిత్ భారత్ 2047 దార్శనికత వైపు బయో-బిటుమెన్ ఒక పరివర్తనాత్మక ముందడుగని మంత్రి అన్నారు.

**BYTE - NITIN GADKARI**

**NSD**

---------------------------

**JAISHANKAR - FRANCE**

భారత్ కు ఫ్రాన్స్ అత్యంత చిరకాల వ్యూహాత్మక భాగస్వామి అని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. పారిస్ లో ఆయన ఫ్రాన్స్ విదేశాంగ మంత్రితో సమావేశమై చర్చలు జరిపారు. అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితుల మధ్య తమ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడిందని జైశంకర్ చెప్పారు.

**S/B JAISHANKAR**

**NSD**

----------------------------

**TEXTILE CONFERENCE**

అస్సాం లోని గువహటి లో జాతీయ జౌళీ మంత్రుల సదస్సు 2026 ఈరోజు నుండి ప్రారంభమవుతుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో వస్త్ర రంగంలో విధానాలు, పెట్టుబడులు, సుస్థిరత, ఎగుమతులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతిక పురోగతుల గురించి చర్చిస్తారు. 2030 నాటికి భారత్ ను ప్రపంచ జౌళి ఉత్పాధక కేంద్రంగా మార్చాలన్నా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు జౌళీ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. భారతీయ జౌళీ పరిశ్రమ వృద్ధి, వారసత్వం, ఆవిష్కరణ అన్న ఇతివృత్తంతో జరుగుతున్న ఈ సదస్సు ఎగుమతుల పెంపు, ఉపాధి కల్పన, సమగ్ర అభివృద్ధిలపై దృష్టి సారిస్తుంది. ఈ సమావేశానికి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల జౌళి శాఖ మంత్రులు, సీనియర్ అధికారులు హాజరవుతారు.

**NSD**

----------------------------

**INDIA ENERGY WEEK:**

ఇండియా ఎనర్జీ వీక్ 2026 ఈనెల 27 నుండి గోవాలో ప్రారంభం కానుంది. సురక్షితమైన, స్థిరమైన ఇంధన భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లడానికి ప్రభుత్వ నాయకులు, పరిశ్రమల కార్యనిర్వాహకులు ఆవిష్కర్తలను ఈ నాలుగు రోజుల కార్యక్రమం ఒకే వేదిక పైకి తీసుకురానుంది. ఈ కార్యక్రమం ఇంధన భద్రతను బలోపేతం చేయడం, పెట్టుబడులను ప్రోత్సహించడం డీకార్బనైజేషన్ (కర్బన ఉద్గారాల తగ్గింపు) కోసం ఆచరణాత్మక మార్గాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుందని పెట్రోలియం, ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ తెలియచేసింది. అమెరికా, యూరప్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా ఆసియా-పసిఫిక్ ప్రాంతాల నుండి ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

**NSD**

---------------------------

**TELANGANA - DRONE FESTIVAL**

సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం స్వీట్, కైట్ ఫెస్టివల్, హాట్ ఎయిర్ బెలూన్ షో నిర్వహించనుంది. హైదరాబాద్ లోని పలు చోట్ల హైడ్రా పునరుద్ధరించిన చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ జరుగుతుందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో ఈ ఉత్సవాలు జరుగుతాయని, ఈ నెల 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. 19 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొంటారు. ఈ నెల 16, 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ షో జరుగుతుందని తెలిపారు.

**NSD**

---------------------------

**RUBIO-DENMARK**

గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి ఎన్నో అవకాశాలున్నాయని, సైనిక చర్య అవకాశాన్ని పక్కన పెట్టలేదని అమెరికా స్పష్టం చేసింది. గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అనేది జాతీయ భద్రత దృష్ట్యా అమెరికాకు అత్యంత ముఖ్యమని సైన్యాన్ని వినియోగించడం అనేది ఎల్లప్పుడూ ఒక అవకాశంగా ఉంటుందని వైట్ హౌస్ మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ తెలిపారు. ఈ నేపథ్యంలో అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రుబియోతో సమావేశానికి సిద్ధంగా ఉన్నామని డెన్మార్క్, గ్రీన్‌లాండ్ ప్రకటించాయి.

**NSD**

---------------------------

**RUSSIA-OIL TANKER:**

ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రష్యా జెండాతో వెళ్తున్న వెనెజువెలా చమురు నౌకతోపాటు మరో నౌకను అమెరికా సీజ్ చేయడంపై రష్యా ఘాటుగా స్పందించింది. నౌక చుట్టూ ఉన్న పరిస్థితులపై ఆందోళన చెందుతున్నామని, పరిస్థితులను గమనిస్తున్నామని రష్యా విదేశాంగశాఖ ప్రకటించింది. 1982 నాటి ఐక్య రాజ్య సమితి కన్వెన్షన్‌లో చేసిన సముద్ర చట్టం ప్రకారం.. మరో దేశానికి చెందిన నౌకను సీజ్ చేసే అధికారం ఏ దేశానికీ లేదని స్పష్టం చేసింది.

**NSD**

---------------------------

**JEETENDRA** **NP-II**
**07.01.2026**

**RUSSIA-OIL TANKER:**

Following the seizure of the Russian-flagged oil tanker by US military forces earlier today, Moscow demanded that Washington ensure the humane and dignified treatment of Russian nationals aboard the seized tanker and called for their prompt return to their homeland. According to a statement cited by Russian news agency, the Russian Foreign Ministry said it is closely monitoring reports that the US military has boarded the tanker Mariner, originally Bella 1, on the high seas, noting that Russian citizens are among the crew. Moscow also urged Washington not to impede the prompt return of Russian nationals from the tanker to Russia, stressing that their safety and legal rights must be fully upheld.The remarks come in the backdrop of the United States' seizure of the tanker for alleged sanctions violations, an action that Russia has criticised as a breach of international law and maritime norms. Soon after the seizure of the oil tanker, Moscow issued a strong condemnation, asserting that no country has the right to use force against vessels lawfully registered under another state's jurisdiction, particularly on the high seas.

**ANI/2233HRS**

JEETENDRA NP-II 07.01.2026

**RUBIO-DENMARK**

The top US diplomat said today that he would meet leaders of Denmark next week but signalled no retreat from President Donald Trump's aim to take over Greenland, and alarmed allies including France and Germany were working on a plan on how to respond. A U.S. military seizure of the mineral-rich Arctic island from a longtime ally, Denmark, would send shock waves through the NATO alliance and deepen the divide between Trump and European leaders. In Washington, US Secretary of State Marco Rubio said he would meet Danish leaders next week and that Trump retained the option to address his objective by military means. White House press secretary Karoline Leavitt said a potential US purchase of Greenland was being actively discussed by Trump and his national security team.Earlier, French Foreign Minister Jean-Noel Barrot said the subject would be raised at a meeting with the foreign ministers of Germany and Poland later.

**NET/0242HRS**

**SHUKLA MP-I 08.01.2026**

**CENSUS 2027**

Centre has issued the notification for the first phase of Census of India 2027. Houselisting operations will be conducted between 1st April and 30 September this year across all States and Union Territories, during a 30-day period specified by each State/UT. The notification issued by Home Ministry stated that provision for self-enumeration will be available for a period of 15 days prior to the commencement of house-to-house houselisting, as per the schedule notified by each State/UT.

This will be the first Census by digital means in country, where data will be collected using mobile applications that will be available for both Android as well as iOS versions. About 30 lakh field functionaries including Enumerators, Supervisors, Master Trainers, Charge Officers and Principal or District Census Officers will be deployed for data collection, monitoring and supervision of Census operations.

The Census would be conducted in two phases. The first phase will be of Houselisting and Housing Census - between April to September, 2026, while the second phase will be of Population Enumeration (PE) in

February 2027. For the Union Territory of Ladakh and snow bound non-synchronous areas of Union Territory of Jammu & Kashmir and states of Himachal Pradesh and Uttarakhand, Population Enumeration will be conducted in September, this year.

Earlier, on 12th of last month, the Union Cabinet chaired by Prime Minister Narendra Modi had approved the scheme of Conduct of Census of India 2027 at a cost of 11,718.24 crore rupees. Moreover, the Cabinet Committee on Political Affairs, in its meeting on 30th of April, last year, had decided to include caste enumeration in the upcoming census.

**Suparna/Mail/CB/CHIRAG/NET/PIB/PMINDIA.GOV/0410**

**TELANGANA - DRONE FESTIVAL**

Telangana Government will also host a mega drone and hot air balloon shows along with its annual international kite and sweets festival during Sankranti festival season. The events will be held at multiple locations in Hyderabad this year. State Tourism Minister J. Krishna Rao told the media that the drone show, to be held at Gachibowli Stadium on 16th and 17th of this month, will showcase a blend of sport, technology, and culture, highlighting India's journey from traditional heritage to modern innovation. He informed that the show will feature an aerial drone race, a mid-air drone football game and visual presentations of Telangana's major tourist destinations. He explained that the drone race will see pilots competing in various formats on standardised tracks and the drone football will be a fast-paced game in the air played inside the main stadium, with two teams of four football-shaped drones competing mid-air.

The hot air balloon show, will take place from 16th to 18th of this month featuring more than 15 hot air balloons flying above 2,500 feet. The morning balloon flights will be held on the outskirts of Hyderabad, while a 'night glow balloon show' will be held at the Parade Grounds in Secunderabad.

The annual International Sweet and Kite festival will be held at the Parade Grounds, from 13th to 15th of this month and is likely to see participation from 40 international kite flyers representing 19 countries and 55 flyers from 15 Indian states. The sweets festival will display over 1,200 varieties of traditional sweets and Telangana delicacies across 60 stalls, prepared by Hyderabad residents who are natives of other states. **M S**

**SHUKLA MP-I 08.01.2026**

**JAISHANKAR - FRANCE**

External Affairs Minister Dr S Jaishankar has said that France is among India's oldest strategic partners and as two nations committed to multipolarity, working together is important for stabilising the global politics at this stage. In his opening remarks during meeting with Foreign Minister of France, Jean-Noël Barrot in Paris, Dr Jaishankar stated that continuous conversation is an important part of nurturing the relationship. He noted that the meeting is taking place in the backdrop of considerable global uncertainty and it is natural that strategic partners consult very closely.

**(S/B JAISHANKAR https://x.com/DrSJaishankar/status/2008925537981608440?s=20 )**

CB/Suparna/0433

**SHUKLA MP-I 08.01.2026**

**TN-NDA-PMK ALLIANCE**

In Tamil Nadu, Pattali Makkal Katchi (PMK) has joined National Democratic Alliance (NDA) ahead of Tamil Nadu assembly elections. AIADMK General Secretary Edappadi Palaniswami announced the inclusion of PMK in NDA at a press briefing in Chennai, alongside PMK chief Anbumani Ramadoss. AIADMK General Secretary said that they are already in an alliance with the Bharatiya Janata Party (BJP) and expressed the possibility of including more parties in their bloc. Moreover, PMK president Anbumani Ramadoss alleged that people in Tamil Nadu are very angry with the ruling party DMK and so the AIADMK-led alliance will form the government with a thumping majority.

**[BYTE - RAMADOSS https://x.com/ANI/status/2008763570201469222]**

**CB/CHIRAG/ANI/NET/0417**

**TEXTILE CONFERENCE**

The National Textiles Ministers’ Conference 2026 will begin tomorrow

in Guwahati, Assam. The two-day Conference aims to provide a platform for deliberations on policy, investment, sustainability, exports, infrastructure development, and technological advancement in the textile sector. The Textile Ministry said, the conference aligns with the government's vision of positioning India as a global textile manufacturing hub by 2030, with a focus on boosting exports, employment generation, and inclusive growth. The Conference will be held under the theme India's Textiles: Weaving Growth, Heritage and Innovation, will bring together Textile Ministers and senior officials from States and Union Territories across the nation.

**INDIA ENERGY WEEK**

India Energy Week 2026 will be organised in Goa from 27th of this month. The four days event will bring together government leaders, industry executives and innovators to advance a secure, sustainable and affordable energy future. Petroleum and Natural Gas Ministry said, the event will focus on strengthening energy security, catalysing investment and advancing practical and scalable pathways for decarbonisation. The delegations from the Americas, Europe, the Middle East, Africa and the Asia-Pacific region are expected to participate in the programme. According to the International Energy Agency's World Energy Outlook 2025, India alone is projected to account for more than 23 per cent of global incremental energy demand by 2050, largest for any country. India has continued to strengthen domestic exploration and infrastructure to enhance long-term energy security. Petrol retail outlets have expanded from around 52 thousand in 2014 to over one lakh in 2025.